# అప్పు



## తాడిగిరి పోతరాజు

రైలు ఆగింది.

తనను ముసురుకొంటూన్న ఆలోచనలకు స్వస్తిచెప్పి మెల్లగా దిగాడు అతను. లుంగీ చుట్టుకొన్న పొట్లాం చంకలో పెట్టుకొని టిక్కెట్టు ఆ తెల్లకోటు వాడి చేతిలో పడవేసి ‘బాబుగారూ రిక్షా. రిక్షా బాబు గోరూ’ అంటూన్న రిక్షావాళ్ళ కేకల మధ్య నుంచి దూసుకొని ముందుకెళ్ళాడు.

పెళపెళమని కాస్తున్న ఎండ అతనిలో కుతకుత లాడుతూన్న ఆవేశం, రోడ్డుపై కరుగుతూన్న తారు, మనసులో మరుగుతూన్న ఆలోచనలు మోటారు, హారన్లు రిక్షా మువ్వల చప్పుళ్ళ మధ్య అలవాటయిన కాళ్ళు దారి చేసికొంటూ సందులూ అనుబంధపు గొందులూ దాటి పోయ్యాయి.

చెడిపోయిన పాత ఇనుపసామాన్లు, విరిగి ముక్కలయిపోయిన మోటారుపావా [illegible] గుట్టలు గుట్టలుగా పేర్చిన ఆ చి పరిచితమైన సందుగొందులకు నడిపి ప్రక్కకు తిరిగి ఆమూలాన్నై నున్న ఇంటిముందు ఆగిపోయ్యాడు.

తుప్పుపట్టిన తాళం మండ్రగబ్బలా ఉండి తలుపుపై. జీర్ణమైన తాటాకులతో నల్లగా ఉన్న పంచపాళి వసారా గచ్చంతా చిందరవందరగా ఉంది. పిచ్చుకలు రాల గొట్టిన తాటాకులతో దిమ్మె ప్రక్కగా ఆన్చిన నులకమంచం. విసురుగా వెళ్ళి మంచం వాల్చుకొని పడుకొన్నాడు. జేబులో చెయ్యి పెట్టుకొని.

జేబులో ఉత్తరం తగిలింది.

దాన్ని బయటికి తీసి గచ్చుపై దానితో సున్నాలు చుట్టసాగాడు.

అదే ఉత్తరం తన నక్కడకు తోడు కొచ్చింది. ఆ ఉత్తరం వ్రాసిన వ్యక్తితో ముఖాముఖి మాట్లాడి తాడో పేడో తేల్చుకొని పోవటానికి తాను హుటాహుటి బయలుదేరి వస్తే అతను లేడు......

ఉక్రోషంతో అతను మంచంపై బడి అటూ ఇటూ దొర్లాడు.

మడతలతో చిల్లులుపడి నలిగిపోయిన ఆ ఉత్తరం పైకి అతని చూపులు ప్రాకాయి. ఉత్తరాన్ని ఉండలా నలిపి గుప్పిలి మూడుచుకున్నాడు.

“ఎలాహో ఈ నెలపాటు సర్దుకోవాలిట.. ఎలా సర్దుకోవాలి?.. అదసలే విశాఖ పట్టణం. అన్నం కొలిచి అమ్ముకుంటారు హోటల్‌వాళ్ళు... చదివించలేని వాళ్ళు ముందుగనే ఆలోచించుకోవాలి.. చదువుకని తన నక్కడికి పంపించి తన నెందుకలా హింసించాలి.. తన వద్ద లేకపోతే మరొకరి వద్ద అప్పు తీసికొని పంపాలి.: అసలు పంపాలనుంటేగా ఈయనకు— ఈయనకున్నా తను పడనియ్యవద్దూ. ఆమెగారు గీచిన గీటు దాటడీ మహాశయుడు.. పైకి మాత్రం ఏమీ ఎరగనట్లే నంగనాచిలా మాట్లాడ్తుంది...”

ఉక్రోషం పట్టలేక అతని మనస్సు లోలోన తిట్టుకోసాగింది. గట్టిగా కళ్ళు మూసికొని ప్రక్కకు వత్తిగిలి పడుకొన్నాడు. మూసిన అతని కనురెప్పల వెనుక వారిద్దరి ఆకారాలూ కదలసాగాయి. కసిగా వాళ్ళను స్మృతిపథంలో అవలోకించ సాగాడు.

“చూడు సీలా.. వీడికి రెండు సంవత్సరాలవయస్సప్పుడే తను కళ్ళు మూసింది. ఇప్పటివరకూ వేవే వీడికి తల్లిదండ్రీమా,

ఆంటా..పెంచాలేక పోయాక, పెరిగి పెద్దయి పోతున్నావో... పిచ్చి నీ చేతుల్లో పెడు తున్నా... బాయినా!... అమ్మ''..

తనను దగ్గరకు తీసికొంది ఆమె. ప్రేమగా ముద్దుగా తలనిమిరి, తన చుబు కాన్ని పైకెత్తి లాలసగా తన కళ్లలోకి చూసింది అంతా నటన. నివురు కప్పిన నిప్పు. తన తండ్రిని మోసగించటానికి మెత్తని చిరునవ్వు.

ఆమె చేతిని తొలగించుకొని దూరంగా జరిగిపోయ్యాడు తను కొరకొరా చూస్తూ.

''తప్పు బాబూ..రా.. అమ్మ.. పిలు స్తూంటే అలా నిర్లక్ష్యంగా వెళ్లవచ్చా.., రా''.. మళ్లీ పిలిచింది.

''నీవు, అమ్మవుకాదు!.. పిన్నివి''..

''మంచిది.. వెళ్లి ఆడుకో''.. ఇలానే లేనిపోనివి,నూరిపోసి పిల్లల్ని చెరుపుతారు.'' ఆయనన్నాడు సుదీర్ఘంగా తనకేసి చూస్తూ.

ఆనాటి నుంచే తనకు సవతితల్లి ప్రాప కంలో పెరిగే దుర్దశ సంభవించింది. పెళ్లయిన మరుక్షణంలోనే ఆయనను తన నుండి వేరు చేసింది. అంతకుముందు అల్లారుముద్దుగా చూసిన తండ్రి తనపై చీటికిమాటికీ చేయి చేసికోని గాడు. కానీ.. ఆరోజు...

ఆరోజుతోనే ఆమె ఆట కట్టింది.

ఆనాటి నుండి తనకిష్టమైన ఇంటి నుండి విముక్తి లభించింది.

''ఏరా.. ఇటురా!.. వెధవ.. వేలెడులేవు. నీకు సిగరెట్లు కావల్సి వచ్చాయా?...రా, ఇటు''..

భయపడుతూ భయపడుతూ తను ముందుకు జరిగాడు.

''లేదు నాన్నా.. నేను తాగటంలేదు, కావాలంటే 'పలినీ' నడగండి.. మరింకా''

''వెధవ.. పైన అబద్ధాలు చెబుతావా దగ్గరకు రా.. నీవు సిగరెట్లు తాగకపోతే నీ జేబులోకివి ఎలా వచ్చాయి.. రా'' ఆయన చేతిలో నలిగిపోయిన సిగరెట్లు. కోపంతో ఎర్రబారి కంపిస్తూన్న ముఖం.

''ఏదో ఆటకాయతనం పోనివ్వండి.. పదేపదే అడిగితే వాడు మాత్రం ఏం చెబు తాడు.. రా.. బాబూ''.. దగ్గరకు తీసి కొంది తను.

''నీవలా వాణ్ణి గారబం చేసి పాడు చేస్తు న్నావ్.. వదులు వాణ్ణి.. ఏమన్నా భయమూ భక్తి ఉంటేనా?... ఇప్పుడే వీడిలా తయా రయితే రేపు కుసుమరాలు పెంటాడా?..వదిలి పైగా అబద్ధాలు..ఇది రెండో తప్పు.''...

ఆమె వెనుక దాక్కున్నాడు తను. తనకు దెబ్బలు తగలకుండ నాన్న బారి నుండి తనను తప్పించటానికి ప్రయత్నించింది. రెండుమూడు దెబ్బలు ఆమెకు కూడ తగి లాయి. ఆమెను బలంగా నెట్టివేసి తన ఒళ్లంతా హూనం చేశాడు.

''తాగుతావా.. చెప్పు.. తాగుతావా!''

''తాగను నాన్నా.. తాగను.. తాగను.''

''చంపెయ్యండి లేకపోతే.. వదలండి''.. ఆమె అడ్డొచ్చి ఆయన చేతిలో బెత్తం లాక్కుంది.

''అదికాదు. నీవు చూడబట్టి సరి పోయింది.. లేకపోతే ఎన్నాళ్లు మన కళ్లు కప్పేవాడో!.. అసలు మొదలుపెట్టి ఎన్నాళ్ల యిందో... ఇంకా ఏమున్నాయి సిగరెట్లేనా! ఎప్పుడు చాకలికి వేసినా వీడి బట్టలు జాగ్రత్తగా చూడు.. తోలు వలుస్తా..పో, నా కళ్లముందు నుండి''.. ఆయన ఆయా సంతో గాలి పీల్చుకొంటూ అన్నాడు.

ఆ మాటతో తన కర్థమైంది. ఆ తెర వెనుక నాటకమంతా చాకలికి ఇస్త్రీగుడ్డలు వెయ్యబోయ్యే ముందు తన జేబులు వెదకిన అమ్మకు, తనని తప్పించటానికి మంచి ఛాన్సు దొరికింది. ఒకవేళ అమ్మ బ్రతికి ఉంటే అలా చేసేదా?.. కోప్పడి ''ఇలా రెండోసారి చూస్తే నాన్నతో చెబుతా''నని బెదిరించేది... తనంటే పిచ్చికి కచ్చ.. సవతి కొడుకంటే ప్రేమ ఎలా ఉంటుంది..చాడీలు చెప్పి తనను కొట్టించి పైకి ఏమీ తెలియ నివ్వకుండ నంగనాచిలా అడ్డొచ్చింది.. అబ్బ.. ఒళ్లంతా ఎలా వాతలు తేలి పొయ్యాయి.. అమ్మ ఉంటే ఇలా కొట్ట నిచ్చేదా?''.. దుఃఖం ఆగిందికాదు తనకా వేళ. ఏడుస్తూ అమ్మమ్మను వెతుక్కుంటూ ప్రక్క ఇళ్లలోకి నడిచాడు.

''అయ్యో..అయ్యో.. ఇదేం వాతల్రా. బంగారంలాంటి పిల్లాణ్ణి కొట్టటానికి చేతు లెలా వచ్చాయో... ఇంతకుముందు లేదమ్మా ఇది.. చీటికీమాటికీ కొట్టటం చీదరించుకో వటం. కన్నకొడుకు. కొడితే మాత్రం, ఎక్కడికి పోతాడు.. ఇంకా ఎన్ని లాగచట్లు పడాలోరా తండ్రీ.. ఈ ఈడు పిల్లలన్నీ తెలిసే చేస్తారా?.. చెప్పండమ్మా?... ఏదో సిగరెట్టు ముక్క తాగినందుకు ఇలా గొడ్డును బాదినట్లు బాదుతారా?.. బాయినా ఆతల్లి ఇంట్లో కాలు పెట్టినప్పుడే అనుకొన్నాను! పద.. బాయినా ఒకళ్లతో చెప్పుకుంటే తీరేవా, మన కష్టాలు... అయ్యో అయ్యో కన్నకడుపయితే కొడుతూంటే చూస్తూ ఊరుకొంటుందా!''.. వాత లన్నిటిని తరచి తరచి పరిశీలిస్తూ ముక్కు చీదుకోసాగింది అమ్మమ్మ.

''సవతితల్లి సవతితల్లే పిన్నిగారూ? తల్లితో సమానమౌతుందా? పిల్లవాణ్ని ఇక్క డ్నుంచి తీసికెళ్లండి''..సానుభూతిని వ్యక్త పరచింది పొరుగింటావిడ.

''అంతే తల్లి.. అదే..నేనూ అను కొంటున్నా!... నా బిడ్డ పేరు మీదుగా మిగిలిన ఈ ఒక్క నలుసు...మహాతల్లి ఏమందో—నాకో పెడుతుందనే భయం కొద్దీ నేనూ కొడుకులను వదిలి ఇక్కడ్నే ఉండి పొయ్యా.. ఇక ఉండలేం.. పద బాయినా!. మావయ్య గారింటికి పోదాం.''...

తను వెళ్లిపోబొయ్యే ముందు ఆయన అనుమతి తీసికోలేదు. వెళ్లకూడదని నిర్బం ధిస్తారేమోనని అమ్మమ్మ భయపడి తన ఒంటిపై నున్న చొక్కా లాగుతోనే మేన మామల పంచ చేర్చింది.

ఆ తరువాత తనను పంపించెయ్యమని ఆయన రాయబారాలు పంపాడు కది రించాడు.. పనేమిలా పంపమన్నారు.. తన భోజన ఖర్చుల క్రింద చదువుకూ ఖర్చు లకూ నెలకు ఇరవై రూపాయలు పంపేలా నిర్ణయం జరిగింది. ఆ విధంగా తాను ఆ ఇంటి నుండి నిష్క్రమించిన నాటినుంచి ఆమె అధికారం సుస్థిరమైపోయింది.

వసారాలో ఎవరిదో అడుగుల సవ్వడి విని పించింది.

కళ్లు విప్పి చూశాడు.

తెల్లగా మారిన కనుబొమల క్రింద కాంతిని కోల్పోయిన కళ్లు తనను గుర్తింప టానికి శ్రమపడుతున్నాయి. ఎర్రని చెం పలు లోతులు పడిపోయి కాటుక రంగు పొడలు చూపుతున్నాయి. తెల్లబారిన మాసిన గడ్డం. జొత్తాములు ఎగుడు దిగుడుగా పెట్టుకోవటం వలన ఒకమూలగా పీక్కు పోయింది నొసలు పోయిన లొట్ట..చేతితో కూరగాయల మురికి సంచి.

''నాన్న..నాన్న''.. అతని గుండెలు గుబ గుబ లాడాయి.

ఒక్కక్షణం క్రితం వరకూ అవ్యక్తి

...తాను చేసిన ఆలోచనలన్నీ అదృశ్యమై పోయ్యాయి. అనిర్వచనీయమైన భక్తి భావమూ జాలి.. వాత్సల్యమూ అవాలోచితంగా తన హృదయ కుహరంలో చిగురించాయి. కానీ అప్పటివరకూ తనలో చెలరేగిన భావాలు తిరిగి విజృంభించాయి. పట్టుదల మొండిగా భీష్మించుకు కూర్చుని మనస్సుకు ఎదురు తిరగసాగింది.

అనూహ్యమైన తన రాకకు ఆయన కళ్ళు విప్పారాయి.

ఆ కళ్ళలో ఆప్యాయత, పుత్రవాత్సల్యం ఏమీలేవు. కేవలం సాధారణ పరిచితుణ్ణి కళ్ళతో పల్కరించే చూపులు. ఆచూపులో వాళ్ళిద్దరి మధ్యదూరం ప్రస్ఫుటమౌతోంది.

గాలి స్తంభించి ఉక్కబోయ నారంభించింది. పెద్దతుఫానుకు ముందుండే గంభీర ప్రశాంతత అలముకొంది.

"ఎంతసేపయిందీ వచ్చి..రా"..ముభావంగా పల్కరిస్తూ తాళం తీసి లోనికి నడిచాడు. దానితో అతనిలో ఉద్రేకం పొంగి పరుగులెత్తింది.

"పదిహేను రూపాయలు పంపితే, నాకెలా సరిపోతుందనుకున్నారు. వాటితో నీవు చావూ ... బ్రతుకూ— నాకేం" అనే మీ ఉద్దేశ్యం.. చదివించటం ఇష్టం లేకపోతే మానెయ్యాలి.. అసలు చదివించమని ఏడ్చిందెవరాంట... చదివించటం నా కిష్టంలేదని తేల్చి చెబితే నాదారి నేను చూసుకుంటాగా—"

అప్పటివరకూ స్తంభించిన గాలి విసురుగా వీచి కిటికీలు తలుపులనూ గజగజలాడిస్తూ లోనికి ప్రవేశించింది. అతని ముఖంపై స్వేద బిందువులు మొలిచాయి. కోపంతో పెదవులు కంపించ సాగాయి. తండ్రి కేసి కోరచూపు చూడసాగాడు, ప్రత్యుత్తరానికి నిరీక్షిస్తూ.

అచంచలంగా నిలబడి ప్రశాంతమైన చూపులతో ఆయన వీధికేసి చూడసాగాడు.

ఒంటెద్దు బండి ఒకటి గతుకుల్లో పడి అటూ ఇటూ ఊగుతూ మెల్లగా కదులుతోంది. ఆ ఇరుకు సందులో బండి నిండా మంచాలు, విరిగిన కుర్చీలు, ఓంటెలు ఏవేవో పాతసామాన్లు. బండివాడు ఎద్దు పుండుపై పొడుస్తున్నాడు. మెడ సాగబెట్టి ముసలి ఎద్దు గింజుకొంటోంది.

"అవును. నిన్ను.. చదివించటం నా పొరపాటు. అదే నేనిప్పు డనుకొంటున్నాను"

## ఆ పెత్రి

అంతర్ముఖుడై తనలో తాను మాట్లాడుకొంటున్నట్లు పలికాడు ఓ నిముషమయ్యాక.

అనూహ్యమైన ఆ సమాధానానికి తాను మరింత రెచ్చిపోయవ్వుడు.

"సరే. మీ ఉద్దేశ్యమేమిటో ఇప్పటికయినా బయటపెట్టారు.. మీరు చేసే పనులను బట్టి మీ అంతర్యం నేను గ్రహించకపోలేదు. కానీ అదేదో మీ నోటి మీదుగా వినాలనే ఇంతదూరం వచ్చాను. సెలవు.. నా బ్రతుకుదెరువేదో నేను చూసుకొంటాను. వెళతాను.." రెండడుగులు వేశాడు.

"వెళ్ళిపోతానని బెదిరించితే.. బ్రతిమాలుతా ననుకొన్నావా.. ఒరేయ్. ఇటు చూడూ."..

తీక్షణంగా ఉన్నాయి ఆయన చూపులు. తనను భస్మీపటలంచేసేలా ఆయన చూపుల్లో అగ్నిజ్వాలలు.

"నీవు ఏనాడు నా అనుమతి లేకుండా పరులపంచన చేరావో అప్పుడే ఈ ఇంటి నుండి నీవు వెళ్ళిపోయ్యావ్.. ఆరోజు నుండీ నాకు కొడుకే లేడనుకున్నాను. తెలిసిందా?".. గాయపడ్డ మనస్సు కళ్ళలో మూల్గింది బాధగా.

"అవును. ప్రేమ మమకారాలు కరువైన చోట ఎవరైనా ఎలా ఉండగలరు?"

"అదే నేనూ చెబుతున్నాను. నిన్ను ఎవరు ప్రేమిస్తున్నారో వాళ్ళ దగ్గరికే వెళ్ళు.. నీ మేనమామలే నీకు అయినవాళ్ళు కదా?...నే నెవర్నని నన్ను డబ్బడగటాని కొచ్చావ్?..పో..వెళ్ళు. వాళ్ళనే అడుక్కో" కంఠంలో చీత్కారం.

"వెళ్ళక ఉంటానా ఇక్కడ.. తప్పక వెళతాను.. మళ్ళీ జన్మలో ఈ గడప తొక్కను."

గిర్రున వెనుతిరిగి విసవిసా నడిచి వెళ్ళిపోయ్యాడు వసారా దాటి. ముక్కుకు సూటిగా చూసికొంటూ పెద్దపెద్ద అంగలు వేస్తూ వీధికి అడ్డంపడి నడవసాగాడు. తండ్రి మళ్ళీ పిలుస్తాడేమోనని ఎదురు చూశాడు. కానీ మలుపు తిరిగినా ఆయన పిలవలేదు. అహం పూర్తిగా దెబ్బతిని పోయి, తిరిగి వెళ్ళటానికి మనస్కరించక కాళ్ళీడ్చుకొంటూ మలుపు తిరిగి వాల్లడుగులు వేశాడు.

"ఎవరూ.. నాయనా!..మూర్తి..నా"

ఆప్యాయత ఉట్టి పడుతోంది కంఠంలో. ప్రక్కకు తిరిగి చూశాడు. నీటిగుండు కలయ తిప్పుతూన్న బామ్మగారు భుజం మీదుగా పమిట లాక్కుంటూ లోనికాహ్వానించింది

'విశాఖ నుండేనా రావటం..మంచినీళ్ళివ్వనా.. ఎండనబడి వచ్చావ్!".. అంటూ తన ప్రత్యుత్తరం కోసం ఎదురు చూడకుండనే గ్లాసుతో చల్లని మంచినీళ్ళు అందించింది.

"ఎంత చల్లని చూపులు ఎంత ఆప్యాయత. తను పరాయివాడయినా నోరారా పిలుస్తుంది. నాన్నట.. నాన్న.. ఈయన కన్నా పరాయివాళ్ళ నయం"..కోపంతో మనసు కుతకుతలాడిపోయింది.

"ఇంకా ఎన్నాళ్ళకు చదువు ముగుస్తుంది నాయనా?"

"ఇంకో ఏడాదయితే అయిపోతుంది బామ్మగారూ".. అరుగుపై ఖాళీ మంచినీళ్ళ గ్లాసు పెడుతూ అన్నాడు.

"ఈ ఏడాది ఎలానో కళ్ళు మూసికొని చదివెయ్యి. కష్టాలు కలకాలముంటాయా!. పాపం.. మీనాన్న నీ కోసమని అడగకూడని వాళ్ళను కూడ అడుగుతున్నాడు పైకం. నిన్న మా ఇంటికొచ్చాడు ఒక యాభై రూపాయలుంటే సర్దమని. మా వాడిదీ అంతంతమాత్రపు సంసారం"...

తను కూర్చున్న కుర్చీలో నుండి ముందుకు జరిగాడు. ఆమె మాట్లాడుతున్నదేమిటో తన కర్థంకానట్లు నివ్వెరపోయి ఆమెకేసి చూశాడు విస్ఫారిత నేత్రాలతో.

ఆమె తన కళ్ళముందు కదులాడిన స్మృతులలో విలీనమైపోయి చెప్పుకుపోసాగింది.

"అన్నట్టు మూర్తి.. మీ పిన్ని పోయ్యాక నీవు రావటం ఇదే కదూ.. కానీ పోయినప్పుడు రాలేకపోయినా శ్రాద్ధానికైనా వస్తే ఎంతో బాగుండేది పల్కరిలో".

చివ్వున తల పైకెత్తాడు. ఎవరో బలంగా వీపుపై చరచినట్లు రక్తం గడ్డ కట్టుకపోయింది. మూగవాడయి ఆమెకేసి చూశాడు—భ్రుకుటి పైకెత్తుకుని.

"నాయనా!... ఏ అమ్మ కన్నతల్లివో కానీ పచ్చని చెట్టుక్రింద కూర్చొని చెబుతున్నాను. ఉన్నమాట ఉన్నట్లు చెప్తు

కోవాలి. ఎంత గొప్ప గుణం మనిషి. తన జీతం డబ్బుల్లోనే వాళ్ళిద్దరి పొట్టా గడుపు కొంటూ నిన్ను కాలేజీ చెప్పించింది. గుణ వంతురాలు కాబట్టి సరిపోయింది కానీ మరొకర్తె ఎవరైనా మిడిసిపాటు గల మనిషయితే 'నా కెందుకొచ్చిన తద్దిన'మని నీ చదువు ఎప్పుడో మాన్పించు.. మనలో మనమాట వాయినా.. నీవు తనకేమవుతావని తాను నిన్ను చదివించాలి.''

మనస్సు కలుక్కు మంది. హృదయం పశ్చాత్తాపంతో నిండిపోయింది. కనుకొలకుల్లో గిర్రున నీరు తిరిగింది. పెల్లుబికి వస్తూన్న దుఃఖాన్ని నిగ్రహించుకొంటూ పెదవులు కరచి పట్టుకొన్నాడు.

''ఆ.... ఎలా పోయిందంటే....'' ఆమె ఆకళింపు చేసికొంటున్నట్టు కళ్ళు పెట్టింది.

''ఆ.... రక్తపోటు....రక్తపోటు వచ్చి ఒక రోజు ఉన్నపళంగా విరుచుకు పడిపోతే ఆస్పత్రిలో చేర్పించారు. ఎన్ని మందు లిచ్చినా తగ్గు ముఖం పట్టక మూడో రోజు కన్ను మూసింది.... అయితే ఆ రెండు రోజులూ నిన్ను చూడాలని ఉందని పిలిపించ మనీ కలవరించిందిట— ఆ జబ్బున్న వాళ్ళకు దిగులుండ కూడదు బాబూ!... మంచి మంచి వాళ్ళను భగవంతుడు పిలు స్తాడు—... పాడు ముండను..... నన్ను తీసుకు పోకూడదూ.... అయ్యో— మళ్ళీ వెళ్ళిపోతున్నావా,''.... చివరి మాటలు బిగ్గరగా పలికింది.

సూర్యుడు నడి నెత్తిమీద కొచ్చాడు.

భయంకరమైన వడ గాలులు లేచి దుమ్మంతా నెత్తిన పోస్తున్నాయి.

పశ్చాత్తాపంతో అతని హృదయం దహించుకు పోసాగింది. మానసిక సంక్షోభంతో కరగిపోతూ మెల్లగా ఇంటికేసి నడి చాడు.

తలుపులు బార్లగ తెరచి ఉన్నాయి.

పొగ మాసిన గోడలు— గోడలపై బూజు గూళ్ళతో కనిపించిన ఫోటోలు— చిందర వందరగా సామాను— ఆస్పత్రిలో మంచాలు ఖాళీలేక నేలపై పడుకున్న రోగుల్లా— పాతగుడ్డలు— మాగుడు కంపు కొడుతున్నాయి.

అతని చూపులు తండ్రిని అన్వేషిస్తూ వంటగదిలోకి ప్రాకాయి. చుట్టూ నల్లగా మసిబట్టిన రేకు డబ్బాలు— వంట పాత్రలు— వాటి మధ్యన చిన్న అంగవస్త్రం నడుంకు చుట్టుకొని కూర్చున్న తండ్రి....



ఇటీవల నిర్వహించిన కార్నేషన్ బేబీ కొడక్ ఫోటో పోటీల్లోని విజేతలు— వెయ్యి రూపాయలు బహుమతిపొందిన పై రెండు చిత్రాలు పంపినవారు శ్రీ ఆర్. వర్మా. చిరంజీవుల పేరు: బ్రహ్మమ్; యస్. లక్ష్మా. ఐదువందలు బహుమతి పొందిన క్రింది రెండు పంపినది—శ్రీ యస్. ఆర్. శేఖర్. చిరంజీవి శ్రీ కృష్ణశేఖర్ మూర్తి. మొత్తం పదివేల రూపాయల మేరకు నిర్వహించిన ఈ పోటీలో మరో [illegible] కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడ్డాయి

[illegible] కొడుతోంది.

అటు తిరిగి కుంపటి వూదుతున్నాడు. కుంపటి నుండి పైకి లేస్తున్న తెల్లని పొగ తలపై కెరుకొంటోంది. మధ్యాహ్నము ఒంటి గంటకు తాగేదు భయ్యం పొంగించు కొంటున్నాడు.

మూర్తి భరించిన దైన్యం— తను—

ఆయన జీవితంలో ఎన్నో కష్టాలు సంభవించినా తనకు తెలియపర్చలేదు— అన్నిటినీ మింగుకొని దిక్కులేని వాడిలా ఈ పొడుబడిన కొంపలో తలదాల్చుకోవటమే తన సంకల్పం. కానీ పెదవి విప్పి ఎవరికీ చెప్పుకోడు. .... చివరికి తనకు కూడా....

తనొక పరాయి వాడిగా తండ్రి భావింటం గ్రహించి అతని గుండె తరుక్కుపోయింది.

చెయ్యి విరిగిపోయిన కుర్చీలో కూలబడ్డాడు.

టేబిల్ పై చిందర వందరగా పుస్తకాలు—తునక జారిన మలోచనాల జోడు— ఆరిపోయిన అగరు వత్తుల చట్రం— పుస్తకాలను తీసి ఒకదానిపై మరొక దానిని పెట్టటాని కుపక్రమించాడు— అశాతోటి అంగా.

పాత పుస్తకంలో నుంచి జారిపడింది కవరు—

# అమ్మ

చిన్న చెయ్యలపిన కవరు— పిన్నమ్మ దస్తూరితో వ్రాయబడి వుంది. ఆతృతతో దాన్ని అందుకున్నాడు— పై చిరునామా తనదే— వెంటనే చింపి చదువసాగాడు.

చిరంజీవి మూర్తికి,

మూర్తి,

భగవత్కృపవలన మేము క్షేమం. ఇప్పటివరకూ నేనెప్పుడూ ఉత్తరం వ్రాయకపోయినా ఈ వేళ వ్రాస్తున్నానంటే నీవు చిన్ననాటి మూర్తివి కావనే విశ్వాసం తోనే. చిన్నతనంలో మా మీద కోపంతో అలిగి పొయ్యావ్... ఇన్ని సంవత్సరాలు గడిచినా — 'అమ్మా— నాన్న' లపై కోపం తగ్గలేదా?

నీ మనస్సు నొప్పించేలా మేమిక ప్రవర్తించము. నీవు ఇంటికి తిరిగిరా.... నీకు స్వంత ఇల్లు— తల్లిదండ్రులుండగా చుట్టాల పంచలో ఏ ఆశ్రయమూ లేని వాడిలా పెరగటం వాంఛనీయం లేదు. వాళ్ళు పైకి ఏమీ అనకపోయినా లోలోపల బాధ పడతారు. ఎవరి పిల్లలు వాళ్ళకే బరువైన ఈ రోజుల్లో నీవు వాళ్ళకెంత భారమో ఆలోచించు. ఒకవేళ నీకు అక్కడే బాగుంటే మామయ్య గారింటి వద్దనే ఉండు— నిన్ను బలవంతాన ఇక్కడ ఉంచటం మా అభిమతం కాదు. కానీ మధ్య మధ్య మమ్మల్ని చూడ వచ్చి చూసి పోతూండు— దిక్కైరయిన నాటి నుంచి మా కన్నుల మనస్సు స్థిమితం లేదు.

మాకు నీవు తప్ప వేరే ఎవరున్నారు? నీకు తమ్ముణ్ణి గానీ— చెల్లిని గానీ అంది వ్వలేని నిర్భాగ్యులము. నీచే 'అమ్మా' అని పిలిపించుకోటానికి నోచుకోలేదా బాబూ! నీవు— 'అమ్మా— నాన్నా' అంటూ ఇంటిలో తిరుగుతూంటే మాకెంత ఆనందంగా ఉంటుందో చెప్పలేం — సెలవులకు ఇక్కడికి రా..... నా మాట తీసివెయ్యవు కదూ!

ఇట్లు
ఆశీస్సులతో
అమ్మ
నీలవేణి—

గుండెలో చెయ్యి పెట్టి ఎవరో దేవి నట్లు అనిపించింది.

తల్లిని చిన్నతనంలోనే పోగొట్టుకున్నాడు. ఆమె రూపు రేఖలెలా ఉంటాయో తానెలా ఉంటుందో తనకు తెలియదు. తనకు మరో మాతృ దేవిని దైవం ప్రసాదించాడు. అమెనూ కోల్పోయ్యాడు. 'అమ్మా' అని ఎవరినీ పిలిచి ఎరుగడు. తను ఎంత పాపిష్టి వాడు.

"అమ్మా...." గుండెల్లో గునపం దింపి నట్లు కేకపెట్టి ముందుకు వంగిపడి పోయ్యాడు.

"ఎవరూ?"

అలికిడి విని వెను తిరిగి చూసిన వృద్ధుడు మెల్లగా లోనికొచ్చాడు. కవరు ముఖానికి అద్దు పెట్టుకుని కుమిలి కుమిలి ఏడుస్తూన్న పుత్రుడు. ఆ ఆకస్మిక పరిణామానికి కారణ మేమిటో వూహించలేక స్థాణువులా నిలబడి పోయ్యాడు.

"నాన్నా... అమ్మ.... అమ్మ.... విషయం—నాకెందుకు తెలుప లేదు....."

ఏడుపులో స్పష్టంగా పెగిలిరాని పలుకులు బొంగురుగా వినిపించాయి. తాను ఉద్దేశించిన "అమ్మ" ఎవరో స్ఫురించక తికమక పడిపోతూ— పుత్రునికి చేరువగా జరిగి అలానే చూస్తూండి పోయ్యాడు— ఆ వృద్ధుడు.

అతని పాదాలపై రెండు కన్నీటి బొట్లు వెచ్చగా రాలి పడ్డాయి. ●

[illegible]



ఏంటోయ్! మా ఆవిడతో ఏమైనా పేచీ పెట్టుకున్నావా?